## మానవత్వం చాటిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.






# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

బుధవారం 2 జూలై 2025 పేజీలు : 10


# ఊహాజనిత కారణాలు చెప్పకండి



**సంగారెడ్డి**

సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారం పారిశ్రామికవాడలో సిగాచీ పరిశ్రమ ప్రమాద స్థలాన్ని సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. ప్రమాద ఘటనపై అధికారులతో మాట్లాడిన ఆయన సహాయ చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మంత్రులు వివేక్, శ్రీధర్‌బాబు, పొంగులేటి, రాజనర్సింహలతో సీఎం ప్రమాద ప్రాంతంలో భవన శిథిలాలను పరిశీలించారు. అనంతరం ప్రమాద స్థలంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. పరిశ్రమకు అనుమతులు, భద్రతా ప్రమాణాలపై సీఎం ఆరా తీశారు. పరిశ్రమలో తరచుగా తనిఖీలు చేశారా? ఈ పరిశ్రమలో గతంలో ప్రమాదాలు జరిగాయా? అని అధికారులను అడిగారు. పరిశ్రమ కార్మికులకు - మిగతా2లో



## ఆరోపణలు కాదు ఆధారాలు చూపండి



మాజీ ఎమ్మెల్యే సతీష్ క్షమాపణ చెప్పాలి

టిఆర్ఎస్ హయంలోనే భూకబ్జాలు

కోటి రూపాయల మున్సిపల్ అవినీతి పై మాట్లాడండి

పార్టీలు మారిన వారికి పదవులు ఇచ్చారు

డబల్ బెడ్ రూమ్ కోసం దళితుల భూములు లాకొన్నారు

## విద్యా వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి

### సమీక్షలో ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

విద్య, వైద్యం, పౌరసరఫరాల శాఖల సంక్షేమ ప్రగతి పై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు విద్యా ,వైద్యం, పౌరసరఫరాల శాఖల ప్రగతిపై సంబంధిత జడ్పీ సీఈఓ ఎల్లయ్య..



# వ్యవసాయ రంగానికి హస్ సంస్థ ప్రోత్సాహం

-హస్ సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఆ టోని

**జగదేవ్ పూర్, జూలై 01(ప్రజాజ్యోతి)** వ్యవసాయ రంగంతో పాటు అనుబంధ రంగాలకు హస్ స్వచ్ఛంద సంస్థ ప్రోత్సాహం అందిస్తుందని హస్ స్వచ్ఛంద సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాదను ఫాదర్ ఆ టోని పేర్కొన్నారు. మంగళవారం జగదేవపూర్ మండలం అలిరాజ్ పేట గ్రామంలోనీ రైతు ఉత్పత్తిదారుల సంస్థ లో 50 మంది రైతులకు ఉచితంగా విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ ఆర్చిడయోసిస్ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం అందించడంతోపాటు సేవా ఇటాలియన్ బుష్ ల సహకారంతో విత్తనాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. సేంద్రియ పద్ధతులతో వ్యవసాయం చేస్తున్న రైతులకు తమ సంస్థ మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు. అలిరాజపేట గ్రామంలో రైతులు గత 4 సంవత్సరాలుగా వివిధ




సంస్థల నుండి విత్తనాలు పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హస్ సంస్థ కోఆర్డినేటర్ శాంతి, రైతు ఉత్పత్తిదారుల సంస్థ సభ్యులు రాచమల్ల కిష్టయ్య కుమారస్వామి, విష్ణు చారి సంతోష్, నర్సింలు, రమేష్ బాలకృష్ణ, కర్ణాకర్ రెడ్డి, యాదగిరి, అంజయ్య, రాజయ్య, మల్లేష్ బాలస్వామి, ఆంజనేయులు, దుర్గయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఊహాజనిత కారణాలు చెప్పకండి

-మొదటిపేజీ తరువాయి

బీమా సౌకర్యం ఉందా? అని సీఎం రేవంత్? రెడ్డి ప్రశ్నించారు.

మానవత్వంతో వ్యవహరించాలి : ఇలాంటి సమయంలో కంపెనీ మానవత్వంతో వ్యవహరించాలని సూచించారు. పరిశ్రమలో పనిచేసే కార్మికుల నైపుణ్యం గురించి అడిగారు. నైపుణ్యం ఉన్నవారు, లేనివారి వివరాలు ఇవ్వాలని కోరారు. మంత్రులు వివేక్, రాజనర్సింహాతో సమన్వయం చేసుకోవాలని అక్కడున్న కంపెనీ ప్రతినిధికి సీఎం సూచించారు.

“ప్రమాదం జరిగినప్పుడు పరిశ్రమలో 143 మంది ఉన్నారు. ఇప్పటివరకు 36 మంది కార్మికులు చనిపోయారు. 58 మంది కార్మికులు అధికారులతో టచ్‌లోకి వచ్చారు. కొందరు కార్మికులు శిథిలాల కింద చిక్కుకున్నారని భావిస్తున్నాం. ప్రమాద కారణాలు ఇప్పుడే చెప్పలేం. ప్రమాద ఘటనపై నిపుణుల కమిటీతో దర్యాప్తు చేయిస్తున్నాం. మృతుల కుటుంబాలకు రూ.లక్ష, క్షతగాత్రులకు రూ.50 వేలు తక్షణ సాయం అందిస్తాం” -సీఎం రేవంత్? రెడ్డి

24 గంటలు దాటినా రాని సిగాచీ యాజమాన్యం : బాయిలర్లలో సమస్యలు ఏమైనా గుర్తించారా? సమస్యలను పరిశ్రమ దృష్టికి తీసుకెళ్లారా?అని సీఎం రేవంత్? రెడ్డి ప్రశ్నించారు. ప్రమాద కారణాలను ఊహాజనితంగా చెప్పవద్దని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగి 24 గంటలు దాటినా పరిశ్రమ యాజమాన్యం రాకపోవడంపై పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని తెలిపారు. ప్రమాద ఘటనను కార్మిక, వైద్యారోగ్య శాఖ మంత్రులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు

నిపుణుల కమిటీతో అధ్యయనం : పరిశ్రమ నిర్వహణ, భద్రతా చర్యలపై వివరాలు సేకరించాలని, ప్రమాద ఘటనను నిపుణులతో అధ్యయనం చేయించాలని సీఎం రేవంత్? ఆదేశించారు. కారణాలు తెలుసుకునేందుకు నిపుణుల కమిటీ నియమించాలని, నిపుణుల కమిటీలో కొత్తవారికి చోటు కల్పించాలని తెలిపారు. ప్రమాద ఘటనపై సిగాచీ కంపెనీ యాజమాన్యం బాధ్యత తీసుకోవాలని, మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు ఇచ్చే పరిహారం విషయంలో నిర్ణయం చెప్పాలని కంపెనీ ప్రతినిధికి సీఎం సూచించారు.

సుమోటోగా : పాశమైలారం ఘటనను రాష్ట్ర మానవ హక్కుల సంఘం సుమోటోగా స్వీకరించింది. జులై 30లోగా పేలుడు ఘటనపై నివేదిక ఇవ్వాలని ఫైర్ డీజీ, సంగారెడ్డి కలెక్టర్, ఎస్పీ, లేబర్ కమిషనర్‌లకు హెచ్?ఆర్?సీ ఆదేశాలు జారీ చేసింది.

## వైద్యుల పరిరక్షణ బాధ్యత ప్రజలదే.

**-మాతా శిశు కేంద్ర సూపరింటెండెంట్ సుమన్ రావు**

**సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో జాతీయ వైద్య దినోత్సవం వేడుకలు.**

**జగిత్యాల** : వైద్యుల పరిరక్షణ బాధ్యత ప్రజలదేనని,ప్రాణాలు పణంగా పెట్టి రోగులకు సేవలంధిస్తున్నామని మాతా శిశు కేంద్ర జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ సుమన్ మోహన్ రావు అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు కేంద్ర సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆస్పత్రిలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ,ఆర్.ఎం.పి.,పి.ఎం.పి.శాఖ ల ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విశిష్ట సేవలు అందిస్తున్న మాతా శిశు కేంద్ర,మెడికల్ కాలేజీ,ఐ.ఎం.ఏ.అసోసియేషన్ డాక్టర్లను సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ఆర్.ఎం.పి.రాష్ట్ర అధ్యక్షుడు రాజా గోపాల్ చారి లు ఘనంగా సన్మానించారు. మాతా శిశు సూపరెండేంట్ సుమన్ మోహన్ రావు, ఆర్.ఎం.వో.లు డాక్టర్లు గీతిక,శ్రీపతి,విజయా రెడ్డి,నరేష్, మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీల్,ప్రొఫెసర్లు రఘు,ప్రవీణ్, అర్చన,శిల్ప, ప్రదీప్,స్రవంతి, సింధూజ, లను,ఐ.ఎం.ఏ.అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జి.హేమంత్,ప్రధాన కార్యదర్శి ఎశ్రీనివాస్ రెడ్డి,సంతోష్ రెడ్డి,ట్రెజరర్ సుధీర్,దంత వైద్యుడు డాక్టర్ హరి విక్రమ్ లను పట్టు శాలువాలతో,విశిష్ట సేవా పురస్కారాల్తో సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్లు ప్రత్యక్ష దేవుళ్ళని,తెలంగాణను ఆరోగ్య తెలంగాణ మార్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టడం హర్షణీయమన్నారు.మాతా శిశు కేంద్రం,ప్రభుత్వ ప్రాంతీయ వైద్య శాలల్లో, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ,ఐఎం.ఎ.ఆధ్వర్యంలో డాక్టర్లు అందిస్తున్న సేవలను కొనియాడారు.జగిత్యాల జిల్లా మెడికల్. హబ్ గా మారడంతో జిల్లా ప్రజలకి ప్రభుత్వం తరపున ఆరోగ్యశ్రీ కింద ఉచిత డయాలసిస్ సేవలు , 60 రకాల ఆరోగ్య పరీక్షలు ఉచితంగా అందజేస్తున్నారని డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ఆర్.ఎం.పి. అధ్యక్షుడు జి.రాజ్ గోపాల్ చారి,సీనియర్ సిటీజేన్స్ ఉపాధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.సత్యనారాయణ,సంయుక్తకార్యదర్శి దిండిగాల విఠల్, మాతా శిశు కేంద్ర,డాక్టర్లు,మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు,నర్సింగ్ సిబ్బంది, వైద్య సిబ్బంది,సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## త్రిశక్తి ఆలయంలో ఆషాడ మాసం అమ్మవారికి బోనాలు

**కోరుట్ల :** కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారికి అంగరంగ వైభవంగా బోనాలు సమర్పించారు. ఉదయం అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. డప్పు చప్పులతో అంగరంగ వైభవంగా మహిళలు బోనాల తో ఊరేగించి అమ్మవారికి బోనాల నైవేద్యం సమర్పించా రు. అమ్మవారి సన్నిధిలో ప్రతి రోజు భక్తులు తరలివచ్చి తమ కోర్కెలు తీర్చాలని మొక్కులు చెల్లించుకుంటున్నారు. భక్తుల కోరికలు తీర్చిన అమ్మవారికి భక్తితో నైవేద్యంగా బోనం సమర్పించుకుంటున్నారు.పాడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలు సుఖశాంతు లతో ఉండాలని అందరి పట్ల అమ్మవారి దయ చూపాలని భక్తులు కోరుకున్నారు.

## రైతులకు కంది విత్తనాల పంపిణీ చేసినఏడిఏ బాబు నాయక్



**రాయపోల్ జులై 1 ప్రజా జ్యోతి** జాతీయ ఆహార భద్రత పథకం ద్వారా రైతులకు కంది విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందని గజ్వేల్ డివిజన్ వ్యవసాయ శాఖ ఏడిఏ బాబు నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో రైతులకు అవగాహన కల్పించి కంది విత్తనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకంది పండించే రైతులకు ప్రోత్సాహకంగా పప్పు ధాన్యాల విస్తరణ పెంచటం కోసం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కంది ఆర్ జి 52 అనే కంది రకానికి చెందిన చిరు సంచులను రైతులకు పంపిణీలో భాగంగా రైతులకు అందించారు. రైతులు పప్పు ధాన్యాల పంటలు అందించే విధంగా ప్రోత్సహించేందుకు కంది విత్తనాలు అందించడం జరిగిందని పప్పుధాన్యాల పంటల సాగుపై రైతులు దృష్టి పెట్టాలని గజ్వేల్ డివిజన్ వ్యవసాయ శాఖ ఏ డి ఏ బాబు నాయక్ సూచించారు. పంటల మార్పిడి తప్పకుండా చేయాలనిపంటలు మారిస్తే అధిక దిగుబడులు వస్తాయని ఆయన గుర్తు చేశారు. రైతులు అధిక శాతం పప్పు ధాన్యాల వంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ మండల వ్యవసాయ అధికారి నరేష్, ఏ ఈ ఓ లు ప్రవీణ్, కవిత, స్వర్ణలత, రజిత మరియు రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



**రాయపోల్ జులై 01 ప్రజా జ్యోతి.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిటిసి కొత్తపల్లి స్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండల పరిధిలోని లింగారెడ్డి పల్లె గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారుల యొక్క ఇండ్ల స్థలాలలో ఎంపీడీవో బాలయ్యతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల కు భూమి పూజ చేసి ముగు పోయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఇంజనీర్ పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కుమ్మరి మల్లేశం ఉప సర్పంచ్, ఎర్ర కుమారి స్వామి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహా న్యూస్ కార్యాలయం పై దాడిని ఖండించిన నారాయణఖేడ్ జర్నలిస్ట్ జేఏసీ.

మీడియా స్వేచ్ఛను కాపాడుకుందాం - దోషులను శిక్షించాలని నిరసన




**కల్హేర్ 1.జులై..** ప్రజా జ్యోతిసంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గ జర్నలిస్ట్ జేఏసీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి నారాయణఖేడ్ ఆర్డిఓ కి మెమొరండం అందజేసిన జర్నలిస్ట్ సంఘాలు స్థానిక గెస్ట్ హౌస్ నుండి రాజీవ్ చౌక్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి ఆర్డీవో గారికి మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ నాయకులు మాట్లాడుతూ... హైదరాబాద్‌లోని మహా న్యూస్ టీవీ కార్యాలయంపై టీఆర్ఎస్ కార్యకర్తలు జరిపిన దాడిని ఖేడ్ జర్నలిస్ట్ జేఏసీ తీవ్రంగా ఖండించింది. ఈ దాడిని మీడియా స్వేచ్ఛపై దాడిగా అభివర్ణిస్తూ,అది పాశవిక చర్యగా విమర్శించారు. మీడియా కథనాలపై అభ్యంతరాలుంటే చట్టపరంగా స్పందించాలి కానీ భౌతిక దాడులకు దిగడం కంటే దుర్మార్గం మరొకటి లేదు అని ఖేడ్ జర్నలిస్ట్ జేఏసీ ప్రతినిధులు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మీడియా హక్కులకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# వర్షాలు పుష్కలంగా కురవాలని. 11 గ్రామాల హనుమాన్ దేవాలయాల ప్రదక్షిణ



**కల్హేర్ 1.జులై ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలో ప్రముఖ దేవస్థానమైన అనంత పద్మనాభ స్వామి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రాన్ని కరువు కాటకంతో రక్షించి వర్షాలు కురిపించాలని మంచి పంటలు పండాలని అనంతసాగర్ లోని పెద్దల సమక్షంలో ప్రతి సంవత్సరం లాగే 11 గ్రామాలు 11 నిండు నీటి కడువలతో పాదయాత్రగా ప్రతి గ్రామం యొక్క హనుమాన్ వద్ద శ్రీ సంజీవిని ఆంజనేయ స్వామి వారికి అభిషేకం చేసి భక్తి భజనలతో భక్తిశ్రద్ధలతో పాదయాత్రగా 11 గ్రామాలను తిరగడం జరుగుతుంది. ప్రతి ఒక్కరు భక్తి భావాలతో వరుణ దేవునికి మంచి వర్షాలు కురిపించాలని చెరువుల కుంటలు వాగులు వంతెనలు నిండుగా నిండి మంచి పాడిపంటలు పండాలని ప్రజలు ఆ భగవంతునితో మొర వినిపించుకుంటున్నారు

# భూ భారతి సదస్సులలో 2186 అర్జీలు స్వీకరించాం

ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిష్కరిస్తాం
తహసీల్దార్ శ్రీనివాస్ చారి




**కొల్చారం (ప్రజాజ్యోతి )జూలై 01 :** ఏళ్ల తరబడి నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రూపొందించిందని, దీని ద్వారా గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించు కోవాలని తహసీల్దార్ శ్రీనివాస్ చారి అన్నారు. మంగళవారం మండల తహశీల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం భూములు (అన్ లైన్ కొనుగోలు చేసి కాస్తు చేస్తున్న వారి నుండి దరఖాస్తులు 2186 స్వీకరించామని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన 2014 జూన్ 2 వరకు కొనుగోలు చేసిన మ్యుటేషన్ కానీ సాధాదైనామా దరఖాస్తులు సైతం తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశించడంతో ప్రజలు అర్థం చేసుకొని సమస్యలు ఉంటే సదస్సుల్లో అర్జీ పెట్టుకున్నారు. వాటికీ ఎలాంటి రుసుము సదస్సులు నిర్వహించి దరఖాస్తు లు స్వీకరించినట్టు పేర్కొన్నారు. ఒక బృందానికి తహసీల్దార్, మరో దానికి డిప్యూటీ తహసీల్దార్ నాగవర్ధన్ లు వ్యవహరించి రైతులు భూ సమస్యలు ఏమైనా ఉంటే సదస్సులలో సంబంధిత ఫారం నింపి సంబంధిత అధికారులు సదరు సమస్యను స్థాయిని బట్టి పరిశీలించామన్నారు. ఆయా గ్రామ పంచాయతుల్లో నిర్వహించిన సదస్సులను రైతులు సమస్యలు అధికారుల దృష్టికి తెచ్చి సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. 2047 వరకు అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యం పెట్టుకొని ముందుకు సాగుతుందన్నారు తహసీల్దార్ వివరించారు. సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా కలిసి పరిష్కరించుకోవాలని సూచించారు.

## బెస్ట్ సోషల్ వర్కర్ -నేషనల్ అవార్డు

2025 సంవత్సరమునకు గాను ప్రముఖ సంఘ సేవకులు రవి కొండలు జయ మంగళం ఎంపిక.




**కల్హేర్ 1.జులై ప్రజా జ్యోతి** జాతీయ అవార్డు కమిటీవారు ప్రకటించారు. అవార్డు సెలెక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ మరియు బి. ఎస్. ఏ.. జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ గారు అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్లోని బహుజన సాహిత్య అకాడమి జాతీయ కార్యాలయముల అందజేశారు ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మట్లాడుతూ... ఎస్.సి., ఎస్.టి., బి.సి. మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమి వారు ప్రతి ఏట ప్రజా ఉద్యమకారులకు, సంఘసేవకులకు, రచయితలకు, కవులకు మరియు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదిన ఆంధ్రప్రదేశ్లోని తిరుపతిలో నిర్వహించే బహుజన సాహిత్య అడాడమి 18వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగ ఈఅవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు. సౌత్ ఇండియాలోని 6 రాష్ట్రాలైనా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, కేరళ, తమిళనాడు పుదిచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్ని హాజరవుతారని తెలియజేశారు. బహుమాన పత్రాన్ని అందజేసిన వారిలో తెలంగాణ రాష్ట్ర కో-ఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు, అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ సయాటా రివర్దన్ పలమాల శేఖర్

## హడలెత్తిస్తున్న ట్రాక్టర్,

సింగిల్ పేస్ మోటార్ల దొంగలు



**కొల్చారం (ప్రజాజ్యోతి ) జులై 01:** మండల కేంద్రమైన కొల్చారంలో గుర్తుతెలియని కొందరు దొంగలు ట్రాక్టర్ విడిభాగాలు ఇంజన్ ఆయిల్ దొంగతనం చేస్తూ వరుస దొంగతనాలతో హడాలెత్తిస్తున్నారు. గ్రామానికి చెందిన షాతేల్లి శేకులు చెందిన జాన్డియర్ ట్రాక్టర్ నుండి సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఆయిల్ దొంగతనం చేశారు. గత వారం రోజుల క్రితం ఇదే గ్రామానికి చెందిన నింగోల బాణయ్య, ట్రాక్టర్ నుండి డాబర్ పట్టీలను తీసుకెళ్లారు. అలాగే గ్రామ పంచాయతీకి సంబందించిన సింగిల్ పేస్ మోటార్లు సైతం ఎత్తు కెళ్లారు. మరో వ్యక్తి రాజిరెడ్డి బురద పొలం దున్నాలని ట్రాక్టర్ను చేంజ్ చేయించుకుని వచ్చారు. కాగా మరునాడు ఉదయం డీజిల్ పోయించుకోవడానికి పెట్రోల్ బంకు వెళ్లి తిరిగి వస్తుండగా ఇంజన్ లో ఒక్కసారిగా పొగలు చెలరేగాయి. విప్పి చూసేసరికి పోయించుకుని వచ్చిన ట్రాక్టర్లు తెల్లారేసరికి ఆయిల్ లేకపోవడంతో అంతా అవాక్కయ్యారు. వర్షాకాలం పంటలకు దుక్కులు సిద్ధం చేయడానికి ట్రాక్టర్లకు మరమ్మతులు చేపట్టి సిద్ధం చేసుకున్న తరుణంలో కొందరు ఇదే అదునుగా ట్రాక్టర్ల నుండి విడిభాగాలు ఆయిల్ దొంగతనాలు చేపట్టడం ఆందోళన కలిగిస్తుంది. ట్రాక్టర్లు ఉన్న వ్యక్తులు దొంగతనాలు చేస్తున్నారా, ఇతరులు దొంగతనాలు చేస్తూ విడిభాగాలు అమ్ముకుంటున్నారా అన్న విషయం అంతు పట్టటం లేదు. ఈ విషయంపై పక్కా నిగా ఉంచి దొంగతనాలను అరికట్టాలని అధికారులను బాధితులు ప్రజలు కోరుతున్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం





సీఎం రేవంత్ రెడ్డి

పటాన్ చెరు పాశం మైలారం పరిశ్రమ ప్రమాద స్థలాన్ని సందర్శించిన సీఎం

మృతుల కుటుంబాలకు రూ.1 కోటి, గాయపడ్డవారికి రూ.10 లక్షల వరకు ఆర్థిక సాయం

పరిశ్రమల భద్రతపై రాష్ట్రవ్యాప్తంగా సమీక్షకు ఆదేశాలు

ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి (జులై01)**

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలంలోని పాశం మైలారం పారిశ్రామిక వాడలో గల సిగాచి ఫార్మా పరిశ్రమలో సోమవారం సంభవించిన భారీ అగ్ని ప్రమాదం రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపిన సంగతి తెలిసిందే. కార్మికుల ప్రాణాలు బలిగొన్న ఈ దుర్ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సంఘటన స్థలాన్ని ప్రత్యక్షంగా సందర్శించిన ఆయన, బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. సిగాచి పరిశ్రమను పరిశీలించిన అనంతరం సీఎం రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కమిటీ నివేదిక ఆధారంగా తప్పిదం చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రమాద కారణాలపై లోతైన దర్యాప్తు రాష్ట్రంలో ప్రమాదానాలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు, పరిశ్రమల్లో భద్రతా నిబంధనల అమలుపై అధ్యయనం చేయాలని కమిటీకి సూచించారు. రాష్ట్రంలోని అన్ని పారిశ్రామిక వాడ లో భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రమాదాలకు గురయ్యే అవకాశమున్న పరిశ్రమల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలు, మానవ వనరుల సన్నద్ధతపై అధికారుల బృందాలు లోతుగా తనిఖీలు చేయాలని సూచించారు. ఆర్థిక సాయం పరిశ్రమజి ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు పరిశ్రమ యాజమాన్యంతో కలిసి రూ.1 కోటి చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్లు సీఎం ప్రకటించారు. అలాగే తీవ్రంగా గాయపడిన వారికి రూ.10 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.5 లక్షల రూపాయల సాయం చేయనున్నట్లు తెలిపారు. తక్షణ సాయంగా మృతుల కుటుంబాలకు రూ.1 లక్ష, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున సహాయాన్ని వారి కుటుంబాలకు అందించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. వైద్య సేవలు, పిల్లల భవిష్యత్‌పై దృష్టి ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సదుపాయాలు ఉచితంగా అందించనున్నామన్నారు అవసరమైతే ఇతర ప్రత్యేక ఆసుపత్రులకు తరలించే ఏర్పాటు చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. మృతుల మృతదేహాలను వారి స్వగ్రామాలకు ఉచితంగా తరలించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల పిల్లలను రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలల్లో చేర్పే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలబడుతుందని సీఎం స్పష్టం చేశారు.అక్కడ ధ్రువ ఆసుపత్రిలో క్షతగాత్రులకు పరామర్శ అనంతరం సీఎం రేవంత్ రెడ్డి పటాన్ చెరులోని ధ్రువ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ల ను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటున్నదని అధైర్య పడవద్దని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, టీఎస్ఐడీసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కలెక్టర్ పి. ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్ నాయకులు జగ్గా రెడ్డి,కాట శ్రీనివాస్ గౌడ్,నీలం మధు,గాలి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# వేలిముద్రలను తీసుకొని ఎరువుల అమ్మకాలు చేపట్టాలి

పి ఓ ఎస్ యంత్రాల పంపిణీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ కుమార్



కొల్చారం (ప్రజాజ్యోతి) 1 జులై - రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఎరువుల అమ్మకం తప్పనిసరిగా ఈపాస్ యంత్రాల ద్వారా మాత్రమే చేయాల్సి ఉంటుందని జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ తెలిపారు. మంగళవారం కొల్చారం రైతు వేదికలో ఈ పాస్ మెషిన్లను ఎరువులు ఆగ్రో రైతులు డీలర్లకు, సహకార సంఘాల సిఈఓ లకు జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017 నుండి యూరియా కాంప్లెక్స్ పొటాష్ వంటి ఎరువులను పి ఓ ఎస్ యంత్రం ద్వారా రైతుల యొక్క ఆధార్ కార్డు వివరాలను వేలిముద్రలను తీసుకొని ఎరువుల అమ్మకాలు చేపట్టాలని ఆదేశించిన నేపథ్యంలో 2017 నుండి ఎరువుల డీలర్లు పిఓఎస్ యంత్రాలను ఉపయోగించి ఎరువులు అమ్మకాలను జరుపుతున్నారని తెలిపారు. నూతన సాంకేతిక సాఫ్ట్వేర్ లో ఆధునీకరించి కొత్తగా వచ్చిన ఎల్ వన్ పిఓఎస్ మిషన్లను అందించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నూతన ఆధునిక సాఫ్ట్వేర్ కలిగిన ఈపాస్ మెషిన్లను అందజేశమన్నారు.ఈ కొత్తరకం మిషన్ల ద్వారా జులై ఒకటో నుండి అమ్మకాలు నిర్వహించెందుకు ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం మాత్రమే ఎరువుల అమ్మకాలను జరపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఏ డి ఏ హర్ష, మండల వ్యవసాయధికారి శ్వేత కుమారి, ఏఈఓ లు స్రవంతి,సిఈఓ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రేణుకా మాతా అభిషేకం



కొల్చారం (ప్రజాజ్యోతి ) జూన్ 01: అమ్మ దీవించు తల్లి అంటూ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.మండల కేంద్రమైన కొల్చారం లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం నాడు పాల్వంచ నాగరాణి ఉపేందర్ గౌడ్ దంపతులు వివాహ వార్షికోత్సవం సందర్భంగా అమ్మ వారికీ అర్చన అభిషేకం నిర్వహించి ఆలయ పూజారి వేదమంత్రముల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలల ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యం

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ (ప్రజాజ్యోతి )01 జులై : ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రమాణాలను మెరుగుపర్చేందుకు ఉన్నత స్థాయి తనిఖీ నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం మెదక్ ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లో డా. విమల థామస్, ఉన్నత స్థాయి తనిఖీ నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కాలేజ్ అధ్యక్షతన ఉన్నతాధికారుల సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రమాణాలను మెరుగుపర్చేందుకు చేపట్టిన చర్యలలో భాగంగా, ఈరోజు మెదక్ ప్రభుత్వ మెడికల్ కాలేజ్, (జీఎంసీ), జనరల్ గవర్నమెంట్ హాస్పిటల్ (జీజీ హె చ్) మరియు మాతా-శిశు ఆరోగ్య కేంద్రం (ఎం సి హెచ్ బ్లాక్)లో ఉన్నత స్థాయి తనిఖీ అసెస్మెంట్ ఇన్‌ఛార్జ్ డా. విమల థామస్ బృందం సభ్యులు తనిఖీ నిర్వహించారని తెలిపారు. బోధన సిబ్బంది పోస్టులు మరియు ఖాళీల స్థితి,హాస్పిటల్‌లోని యంత్రాంగాలు ఐసీయూ, ఓటీ, సీటీ, ఎం ఆర్ ఐ, సి-ఏఆర్ ఎం లు,విద్యార్థులకు వసతి, హాస్టల్, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, లైబ్రరీ, మెస్, యాంటీ ర్యాగింగ్ వ్యవస్థలు కాలేజ్ మరియు హాస్పిటల్ మధ్య సమన్వయం,విద్యా, వైద్య సేవల నాణ్యత, నిర్వహణ ఊహించబడిన ముఖ్యమైన మార్పులు:ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టుల భర్తీ,వైద్య పరికరాల మరియు భద్రతా సదుపాయాల అప్‌గ్రేడ్ ,విద్యార్థులకు మెరుగైన వసతి, డిజిటల్ మానిటరింగ్ సిస్టమ్స్ తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ తనిఖీ నివేదికను ముఖ్య కార్యదర్శికి సమర్పించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన రాష్ట్రవ్యాప్తంగా నెలనెలా సమీక్షల్లో భాగంగా ముందుగల చర్యలు చేపడతారు ఈ సందర్భంగా డాక్టర్ విమల థామస్ మాట్లాడుతూ హాస్పిటల్ మరియు కాలేజ్ పరిపాలనల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేసి, న్యాయమైన ఆరోగ్య సేవలు అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డా. ఏ. సునీతా దేవి, మెడికల్ సూపరింటెండెంట్, జి జీ హెచ్ మెదక్, డా. వీ. రవి శంకర్, ప్రిన్సిపల్, జీఎంసీ మెదక్ ,డా. జయ, వైస్ ప్రిన్సిపల్, జీఎంసీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి

**సమీక్షలో ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ (ప్రజాజ్యోతి )01 జూలై:** విద్య, వైద్యం, పౌరసరఫరాల శాఖల సంక్షేమ ప్రగతి పై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు విద్యా ,వైద్యం, పౌరసరఫరాల శాఖల ప్రగతిపై సంబంధిత జడ్పీ సీఈఓ ఎల్లయ్య, తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాశాఖ ద్వారా చేపట్టిన బడిబాట కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని, డ్రాప్ అవుట్ , ఎన్రోల్మెంట్ పై దృష్టి సారించాల న్నారు ,మన ఊరు మనబడి కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మత్తులు విషయంలో చర్యలు తీసుకోవాలి అన్నారు , సోలార్ కిచెన్స్ ఏర్పాటు చేయడంలో భాగంగా పూర్తి వివరాలతో సమగ్ర కార్యచరణ రూపొందించా లని, టెన్త్ పాస్ ఆయన పిల్లలు ఇంటర్మీడియట్ లో ఇంటర్ పాస్ అయిన పిల్లలు డిగ్రీలో ఎన్రోల్మెంట్ చేయాలని, అక్షయ పాత్ర ద్వారా మధ్యాహ్న భోజన పథకం సమగ్రంగా అమలు చేయాలని, ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా యాక్షన్ ప్లాన్ తయారుచేసి సంవత్సరానికి రెండుసార్లు ఆర్ బి ఎస్ కే ద్వారా సంక్షేమ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు,వంట చేసే సిబ్బందికి , వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు సీఎంఆర్ డెలివరీ విషయంలో పౌరసరఫరాల శాఖ ద్వారా ప్రగతిని సాధించాలన్నారు.అన్ని సంక్షేమ పాఠశాలల్లో నాణ్యమైన మెనూ పరిశుభ్రంగా తయారు చేయాలని, వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని వేడి ,వేడి ఆహార పదార్థాలు వడ్డించాలన్నారు తప్పనిసరిగా అన్నం కూరలపై మూతలు ఉండాలన్నారు ,ఫుడ్ ఇంచార్జ్ తప్పనిసరిగా రుచి చూసిన తర్వాత వడ్డించడం అనేది జరగాల న్నారు.అలా జరిగిన పక్షంలో మెనూ నాణ్యత పరిశీలించ డంతోపాటు ఫుడ్ పాయిజింగ్ జరగకుండా నివారించవచ్చని తెలిపారు. ఫుడ్ టెస్టింగ్ విషయంలో రిజిస్టర్ ఏర్పాటు చేసి వంట రుచి చూసిన వారి వివరాలను తప్పనిసరిగా రాయలన్నారు సంక్షేమ పాఠశాలల్లో స్టోర్ రూమ్ పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు కిచెన్ కు ఉపయోగించే సామాగ్రి, కూరగాయలను భద్రపరచి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు . టెండర్ ద్వారా హాస్టల్కు సరఫరా చేసే వస్తువులు నాణ్యత లోపిస్తే రిటన్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఇఓ రాధా కిషన్, ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, బి డబ్ల్యు ఓ హైమావతి, మైనార్టీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్ ఇతర సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిగాచి ఫ్యాక్టరీ ప్రమాద స్థలాన్ని సందర్శించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



**సంగారెడ్డి, జులై 1 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** సంగారెడ్డి జిల్లా పాశమైలారం లోని సిగాచి ఫార్మా పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాద ఘటనపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ , సమగ్ర సమీక్ష నిర్వహించారు. మంగళవారం ఉదయం 10 గంటలకు పరిశ్రమ వద్దకు చేరుకున్న మంత్రి గారు, ప్రారంభంగా శిథిలాల తొలగింపు చర్యలను పరిశీలించి ,అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ఆ తరువాత జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులతో కలిసి పటాన్ చెరువు లోని ధ్రువ ఆసుపత్రికి వెళ్లి గాయపడిన క్షతగాత్రులను పరామర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుండి అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి సమస్యలు నేరుగా విని, వ్యక్తిగతంగా నమోదు చేసుకున్నారు. సోమవారం రాత్రి 10 గంటల వరకు స్వయంగా ఘటనా స్థలంలో ఉండి సహాయక చర్యల పర్యవేక్షణ చేశారు. ప్రతి ఒక్క కుటుంబాన్ని ప్రభుత్వంగా ఆదుకుంటాం. అవసరం ఉన్నచో నన్ను నేరుగా సంప్రదించండి అని చెప్పిన మంత్రి తమ వ్యక్తిగత ఫోన్ నంబర్ను బాధిత కుటుంబాలకు అందించారు ప్రతి బాధిత కుటుంబానికి తగిన వసతి, భోజన సదుపాయాలు కల్పించాలని, ట్రీట్మెంట్ పూర్తయ్యే వరకూ ఏ ఇబ్బంది తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గాయపడినవారికి అత్యుత్తమ వైద్యం అందించేందుకు ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదు. బాధితుల ఆరోగ్య పునరుద్ధరణకు అన్ని చర్యలు తీసుకుంటాం అని మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు. మంత్రితో పాటు హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా. అజయ్ కుమార్, సంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, తదితర అధికారులు కూడా పాల్గొన్నారు.

# డాక్టర్లను సన్మానించిన బీసీ సంఘం నాయకులు



**సంగారెడ్డి , జూలై 1 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ మరియు సంగారెడ్డిజిల్లా కమిటీ తరఫున డాక్టర్ డే సందర్భంగా మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్డెంట్ డాక్టర్ అనిల్ కుమార్ ని మరియు ని ప్రభుత్వ వైద్యులను సంఘం తరపున సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ప్రభు గౌడ్ ఉపాధ్యక్షులు డి కృష్ణయ్య మరియు జనరల్ సెక్రెటరీ గోకుల్ కృష్ణ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల మల్లికార్జున్ పాటిల్ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ స్వామిగౌరవ సలహాదారులు చంద్రయ్య స్వామి విజయ్ కుమార్ స్వామి జిల్లా కార్యదర్శి సుధాకర్ గౌడ్, శ్రీశైలం నాయకులు రాజు యాదవ్ శ్రీనివాస్ శ్రీనివాస్ పాండురంగం వెంకటేశం యాదగిరి రాంచందర్ రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు రూ. కోటి రూపాయలు ఆర్థిక సహాయం

: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

సిగాచి ఫార్మా సందర్శించిన ముఖ్యమంత్రి

పరిశ్రమలో రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో సమీక్ష

ఇలాంటి సంఘటనలు రాష్ట్రంలో పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశం



**సంగారెడ్డి , జూలై 1 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి** భారీ అగ్ని ప్రమాదం సంభవించిన ఇస్నాపూర్ మండలం పాశ మైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఫార్మా పరిశ్రమను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సందర్శించారు. భారీ అగ్ని ప్రమాదం జరిగిన సిగాచి పరిశ్రమలో ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. సందర్భంగా పరిశ్రమ ఆవరణ లో రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రమాదానికి గల కారణాలను వెలికి తీయడం కోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఉన్నత స్థాయి అధికారులతో కమిటీ ఏర్పాటు చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. కమిటీ నివేదిక ఆధారంగా ప్రమాద నికి గల కారణమైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి సంఘటనలు ఇతర పరిశ్రమ లలో జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం కోసం కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ నివేదిక ఆధారంగా రాష్ట్రంలోని అన్ని పరిశ్రమలలో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. నిరంతరం జరిగే అవకాశం ఉన్నచోట జాగ్రత్త చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పరిశ్రమలు ఫైర్ సేఫ్టీ శాఖల అధికారులను ఆదేశించారు. పరిశ్రమల్లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పరిశ్రమల యాజమాన్యంతో కలిసి రూ.కోటి రూపాయల ఆర్థిక సహాయం అందజేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రమాదంలో మృతి కుటుంబీకులకు ప్రభుత్వం పరిశ్రమల యాజమాన్యం కలిసి రూ . కోటి రూపాయలు , తీవ్రంగా గాయపడిన కార్మికులకు రూ.10 లక్షల రూపాయలు, స్వల్పంగా సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. తక్షణ సహాయంగా మృతుల కుటుంబ సభ్యులకు రూ లక్ష రూపాయలు , క్షతగాత్రులకు ,రూ.50 వేల రూపాయలు అందజేయాలని గాయపడిన వ్యక్తులకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. అవసరమైతే క్షతగాత్రులను మెరుగైన చికిత్స కోసం ఇతర పెద్ద ఆసుపత్రులకు తరలించాలని వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ పోలీసు సిబ్బందికి సూచించారు. ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తుల మృతదేహాలను వారి వారి స్వస్థలాలకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా చేర్చేలా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రమాదంలో మృతి చెందిన గాయపడిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పిల్లలను ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేర్చేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్కు ఆదేశించారు. అనంతరం ప్రమాదంలో గాయపడి పటాన్చెరు లోని ధ్రువ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అధైర్య పడద్దని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, టి ఎస్ ఐ డి సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కలెక్టర్ పి ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్, రాష్ట్రస్థాయి అధికారులు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా రాంచందర్ రావు ఏకగ్రీవ ఎన్నిక పట్ల బీజేపీ అందోల్ నేతల సంబరాలు

**అందోలు, జూలై 02, (ప్రజా జ్యోతి):** తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల అందోలు బిజెపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. భారతీయ జనతా పార్టీ తెలంగాణ ప్రాంత అధ్యక్షుడి ఎన్నిక కోసం జూన్ 30వ తేదీన సంస్థాగత నోటిఫికేషన్ వెలువడగా ఒకే నామినేషన్ రావడంతో అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచిన రాంచందర్ రావు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా అందోలు బిజెపి నాయకులు మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. పార్టీ అధ్యక్షుడి ఎన్నిక అనేది పూర్తిగా పార్టీ అంతర్గత విషయమని, ఇతర పార్టీల వారు తమ పార్టీని అస్థిరపరచాలనే ఉద్దేశంతో 'పార్టీలో విభేదాలు' అంటూ సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ఇలాంటి అసత్య ప్రచారాలు ఎన్ని చేసినా పార్టీ కార్యకర్తల పోరాటపటిమను దెబ్బతీయలేరని అన్నారు. ఇలాంటి విఫల ప్రయత్నాల వల్ల వారి సమయం వృధా అవుతుందని, తమ పార్టీకి ఎలాంటి నష్టం జరగదని అన్నారు. రాష్ట్ర బిజెపి పార్టీకి కొత్త అధ్యక్షుడి నియామకంతో కార్యకర్తలంతా నూతన ఉత్తేజంతో మరింత



ప్రణాళికాబద్ధంగా పనిచేస్తారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గోపన్ పల్లి శివశంకర్, జిల్లా నాయకులు శివచందర్, మాజీ జడ్పీటీసీ నవాబు గారి భూమయ్య, మండల నాయకులు రమేష్, ఎం ప్రభాకర్, పాపయ్య బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.

నిరుపేద కుటుంబానికి చెందిన ఆదర్శ్ వైద్యానికి సాయం అందించిన మంత్రి.

మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు అందించిన సహాయానికి కృతజ్ఞతలు ఆదర్శ తల్లి శ్వేత.

**సంగారెడ్డి , జూలై 1 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :=** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం రెజింతల లోని నిరుపేద కుటుంబానికి చెందిన శ్వేత తన కుమారుడు ఆదర్శ్ అనారోగ్యం తో పటాన్ చెరువులోని ధ్రువ ఆసుపత్రిలో చికిత్స కోసం అడ్మిట్ చేసింది. తన కుమారుడు ఆదర్శ్ చికిత్స కు డబ్బులు లేకపోవడంతో దిక్కుతోచని పరిస్థితి లో ఉండగా ..., అదే ఆసుపత్రిలో పాశ మైలారం లోని సిగాచి పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాద ఘటన లో గాయపడిన క్షతగాత్రులను పరమర్శించటానికి వచ్చిన మంత్రి దామోదర్ రాజనర్సింహ గారిని కలిసి తన ఆవేదన, దయనీయ గాథ ను వెల్లడించింది. శ్వేత కుమారుడు ఆదర్శ్ పరిస్థితి నీ మంత్రి డాక్టర్ల ను అడిగి తెలుసుకున్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ వెంటనే చలించి ఆదర్శ్ చికిత్సకు అవసరమైన డబ్బులు తన



స్వయంగా చెల్లిస్తానని ఆస్పత్రి యాజమాన్యానికి తెలియజేశారు. గత కొన్ని రోజులుగా ఎంతో మంది ని కలిసి తన కుమారుడి చికిత్సకు సాయం చేయమని విజ్ఞప్తి చేసిన ఎవరు పట్టించుకోలేదని శ్వేత ఆవేదన చెందింది . మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు చూపిన మానవత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలియజేసింది.

# మృతి చెందిన కార్మికుల కుటుంబీకులకు తక్షణ ఆర్థిక సాయం అందజేసిన జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

**లి13 మంది మృతి చెందిన కార్మికుల గుర్తింపు**

**సంగారెడ్డి ,జూలై 1, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** ముఖ్యమంత్రిగా మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సిగాచి ఫార్మా పరిశ్రమలో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులకు తక్షణ ఆర్థిక సాయం కింద రూ.లక్ష రూపాయలు జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మంగళవారం అందజేశారు. అగ్ని ప్రమాద ఘటనలో 36 మంది కార్మికులు మృతి చెందగా ఇప్పటివరకు 13 మంది కార్మికులను గుర్తించారు. వారి మృతదేహాలకు పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కార్మికుల కుటుంబ సభ్యులకి అప్పగించారు. ఈ



సందర్భంగా వారికి ప్రభుత్వ తరపున తక్షణ సహాయం కింద రూ .లక్ష రూపాయలు కలెక్టర్ అందజేశారు.

## కిష్టయ్యకు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నాయకులు

రెండు లక్షల ఆర్థిక సాయం అందజేత



**పాపన్న పేట్ మెదక్ (ప్రజాజ్యోతి ) జూలై 01 :** ఏడుపాయల దేవస్థానం మాజీ ధర్మకర్త బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కిష్టయ్య గుండెపోటుతో సోమవారం మరణించడం చాలా బాధాకరమని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. పాపన్నపేట మండల పరిధిలోని పాత లింగాయిపల్లి గ్రామానికి చెందిన ఏడుపాయల దేవస్థానం మాజీ ధర్మకర్త బిఆర్ఎస్ నాయకులు కిష్టయ్య భౌతిక కాయనికి మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, జిల్లా నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి,మండల నాయకులు,పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిష్టయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. కిష్టయ్య భార్య రాణిని ఓదార్చి మనో ధైర్యాన్ని చెప్పారు. కిష్టయ్య మృతి చెందడం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు,పార్టీ మంచి నాయకున్ని కోల్పోయింది అన్నారు.వీరితోపాటు పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ రైతుబంధు జిల్లా అధ్యక్షులు సోములు,ఏడుపా యల దేవస్థానం మాజీ చైర్మన్ బాలా గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు జగన్,మండల నాయకులు, మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ లు మరియు నాయకులు కలిసి రూ. లక్షా,50, వేలు, మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి 50 వేలు రూపాయలు కిష్టయ్య కుటుంబానికి అందజేశారు

## మృతి చెందిన కార్మికుల కుటుంబీకులకు తక్షణ ఆర్థిక సాయం అందజేసిన జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

లి13 మంది మృతి చెందిన కార్మికుల గుర్తింపు



సంగారెడ్డి ,జూలై 1, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :- ముఖ్యమంత్రిగా మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సిగాచి ఫార్మా పరిశ్రమలో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులకు తక్షణ ఆర్థిక సాయం కింద రూ.లక్ష రూపాయలు జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మంగళవారం అందజేశారు. అగ్ని ప్రమాద ఘటనలో 36 మంది కార్మికులు మృతి చెందగా ఇప్పటివరకు 13 మంది కార్మికులను గుర్తించారు. వారి మృతదేహాలకు పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కార్మికుల కుటుంబ సభ్యులకి అప్పగించారు. ఈ సందర్భంగా వారికి

# అంటువ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు.

-సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

-తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి

**తూప్రాన్ ప్రజా జ్యోతి జులై 1** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మార్పు-అభివృద్ధి' వంద రోజుల కార్యక్రమంలో భాగంగా, తూప్రాన్ మున్సిపాలిటీలో మంగళవారం తడి చెత్త-పొడి చెత్త విభజనపై మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి అవగాహన సదస్సును నిర్వహించారు.సందర్భముగా మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో తడి , పొడి చెత్తను వేరు వేరుగా చేసి మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని ఆయన తెలిపారు.ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి ఒక్కరూ నిషేధించాలని కమిషనర్ విస్తృతంగా అవగాహన కల్పిస్తూ అమలు చర్యలను మరింత కఠినతరం చేస్తున్న ట్లు ప్రకటించారు. పర్యావరణ పరిరపక్షణలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న విధి విధానాలను ప్రతి ఒక్క రూ తప్పక పాటించాలన్నారు. ప్రజల ప్రాణాలకు, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వాడకం నిషేధించడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. అనంతరం సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన శిబిరం నిర్వహిం చారు.మురికి కాలువలలో చెత్త చెదారం, ప్లాస్టిక్




చేరువులోకి పోకుండా జాగ్రత్తలు చేపట్టారు. వర్షాకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులతో పాటు విషజ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మ జన్మనిస్తే, వైద్యులు పునర్జన్మనిస్తారు

హుస్నాబాద్ డాక్టర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అక్కు శ్రీనివాస్

**హుస్నాబాద్, జూలై 01 (ప్రజా జ్యోతి):** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం హుస్నాబాద్ డాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణం లోని బురుజు పక్కన గల రైతు బజార్ కాంప్లెక్స్ లో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా గ్రంథాలయం చైర్మన్ కేడం లింగమూర్తి, వ్యవసాయ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, నాయకులు కోమటి సత్యనారాయణ, ఎండి హాసన, వల్లపు రాజు, వాల నవీన్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ సప్త ఋషి మాట్లాడుతూ ఈ శిబిరంలో స్త్రీ, పిల్లలు, ఎముకల, పిల్లల, జనరల్, దంత వైద్య నిపుణులతో మరి కొందరు వైద్యులు వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. ఈ శిబిరం ద్వారా సుమారు 238 మంది వైద్య సదుపాయాలు పొందారని, వారందరికీ ఉచిత వైద్యం తోపాటు మందులు కూడా అందించామన్నారు. సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ అక్కు శ్రీనివాస్ మాట్లాడుతూ శిబిరంలో పాల్గొన్న వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. దాదాపుగా ఈ శిబిరంలో పాల్గొన్న వైద్యులంతా స్థానికులే ఇక్కడే పుట్టి ఇక్కడే సేవలందిస్తున్న మనందరం ప్రాంతానికి రుణపడి ఉండాలని ఎప్పుడూ అవకాశం వచ్చినా ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే ప్రయత్నం చేయాలన్నారు. వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే మహాశక్తిగా ప్రజలకు సేవ చేయాలని అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ నిస్తారానే విషయం మరవకూడదన్నారు. వైద్య వృత్తి మహా వరం అని అలాగే స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర



రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ ప్రాంతానికి తన శక్తి మేరకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా సేవ చేస్తున్నారని ఇటీవలే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని 250 పసకల ఏరియా హాస్పిటల్ గా ప్రారంభోత్సవం చేసిన విషయం మనందరికీ తెలిసిందే. అందులో భాగంగా ఇక్కడే వైద్య వృత్తిలో పీజీ కోర్సు ఏర్పాటు కూడా కృషి చేస్తామని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కూడా హామీ ఇవ్వడం జరిగిన విషయాన్ని గుర్తు చేస్తూ, మాత శిశు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు హుస్నాబాద్ డాక్టర్ అసోసియేషన్ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ శిబిరంలో హుస్నాబాద్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు బింగి శ్రీనివాస్, డాక్టర్ అసోసియేషన్ సభ్యులు తిరుపతి, ధర్మ, శ్రీనివాస్ శ్రీకాంత్, సందీప్, రాజన్, దాస్, సంపత్, సురేష్, అన్వేష్, రమాదేవి, విజయలక్ష్మి, సమత, హరిప్రియ తదితరాలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సంగీత పరికరాలు అందజేత

- మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి

**రాయపోల్ జూలై 1 ప్రజా జ్యోతి:** రాయపోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో మంగళవారం రోజున సంగీత పరికరాలను మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో తో పాటు సంగీత విద్య కూడా చాలా అవసరం అన్నారు.




ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం కింద జడ్.పి.హెచ్.ఎస్ రాయపోల్ పాఠశాల ఎంపిక కావడం జరిగింది అన్నారు. సంగీత విద్యను విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల గొడవ.. మనస్థాపనతో కుమార్తె ఆత్మహత్య



**మసాయిపెట్ ప్రజా జ్యోతి జూలై 1** మాసాయిపేట గ్రామానికి చెందిన విద్యార్థి అక్షయ (15) తన తల్లిదండ్రులు తరచూ వాగ్వాదపడు తుండటంతో మనస్థాపానికి గురై అక్షయ 12/06/25 న పురుగుల మందు తాగగా, గమనించిన కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాదులో నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్షయ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి చనిపోయిందని మృతురాలు తండ్రి దొంతి నర్సింలు చేగుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు.

## రోగులకు వైద్య అందించడం

వైద్యులకు దేవుడిచ్చిన వరం.

.డాక్టర్స్ డే సందర్భంగా సన్మానించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బూర్గుల పోచయ్య



**కల్హే ర్. 1.జులై. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో డాక్టర్స్ డే సందర్భంగా మాట్లాడుతూ సమాజంలోని నిరుపేదలకు ప్రభుత్వం ద్వారా అందించే వైద్యం డాక్టర్ లకు దేవుడిచ్చిన వరమని కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులు . పోచయ్య అన్నారు. మంగళవారం నాడు స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో “డాక్టర్స్ డే. “సందర్భంగా డాక్టర్ జెబా , డాక్టర్ పవన్ కుమార్ . .వై ద్యులను సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం పేదల కొరకు ఎన్నో పథకలను అమలు చేస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా 10. లక్షలు పెంచడం జరిగిందన్నారు. వైద్యాశాఖ లో ఖాళీ పోస్టు లకు భర్తీ కి శ్రీకారం చుట్టిందన్నారు. మారుమూల ఉన్న గ్రామాలకు. తండా లకు సైతం వైద్యం అందించడం వైద్యాశాఖకు చెందన డాక్టర్లకు. సిబ్బంది కీ మా సహకారం ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమం లోవైద్యాసిబ్బంది. సిహెచ్ఓ సూపర్ వైజర్. చిలుక. మాణిక్యం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి. దేవదాస్. నీటిసంగం మాజీ చైర్మన్ . వెంకటరెడ్డి.మాజీ ఉపసర్పంచ్. ఫహీం,. యువ కాంగ్రెస్ నాయకుడు నిరుడి రుడి రాఘవేందర్. సత్య గౌడ్.శంకర్. అనిల్ కుమార్ తదితర యువజన నాయకులు పాల్గొన్నారు

## రేవంత్ సంచలన నిర్ణయం...

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న కొందరు ఉద్యోగులు వారి తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదని, అటువంటి వారికి ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారు.ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగుల వేతనాల్లో కోత విధించేందుకు నిర్ణయించారు.

# ఆరోపణలు కాదు ఆధారాలు చూపండి

మాజీ ఎమ్మెల్యే సతీష్ క్షమాపణ చెప్పాలి
టిఆర్ఎస్ హయంలోనే భూకబ్జాలు
కోటి రూపాయల మున్సిపల్ అవినీతి పై మాట్లాడండి
పార్టీలు మారిన వారికి పదవులు ఇచ్చారు
డబల్ బెడ్ రూమ్ కోసం దళితుల భూములు లాకొన్నారు
కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకుల మీడియా సమావేశం



**హుస్నాబాద్, జూలై 01 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం
మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజుల నుండి స్థానిక టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులపై అలాగే గతంలో టిఆర్ఎస్ సమయంలో జరిగినటువంటి అభివృద్ధి పనులపై మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే పనిలో ఉన్నారు కానీ వాస్తవ దృశ్యాలు స్థానిక ప్రజానీకం గమనిస్తున్నారు అనే విషయం మరిచిపోతున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ గెలిచిన నాటి నుంచి ప్రాంతానికి చేసింది ఏంటి అని మాట్లాడుతున్నారు గడిచిన 10 ఏండ్లలో టిఆర్ఎస్ చేసింది ఎంత ఇప్పుడు 18నెలల కాలంలో కాంగ్రెస్ చేసింది ఎంత అని ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు. వాస్తవ దృశ్యాలు టిఆర్ఎస్ నాయకులు తెలిసిన మాజీ ఎమ్మెల్యే సతీష్ నిరుత్సాహంలో మంత్రి పై చేసిన వ్యక్తి గత మాటలకి క్షమాపణ చెప్పాలి అసహనంకు గురవుతున్నాడని వారి మెప్పు కొరకే కాంగ్రెస్ నాయకులపై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్నామని మీడియా సమావేశం పెడుతున్నటువంటి టిఆర్ఎస్ నాయకులే ప్రాంత ప్రజల ముందు వాపోతున్నారన్నారు. మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ నాయకులపై వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారు తప్ప ఆరోపణలతో కూడినటువంటి ఆధారాలు చూపడం లేదని అలాంటి మాటలు మేము మాట్లాడడం మా దగ్గర టిఆర్ఎస్ సమయంలో జరిగినటువంటి భూకబ్జాలకు సంబంధించినటువంటి పూర్తి ఆధారాలు పేపర్లతో సహా ఉన్నాయన్నారు. ఉదాహరణగా గడిచిన ఆరు నెలల కాలంలో మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సస్పెండ్ కారణమైనటువంటి స్థానికంగా ఉన్న సర్వే నెంబర్ 12 లో గల భూమి సమస్య బిఆర్ఎస్ కు సంబంధించిన మాజీ కౌన్సిలర్ భర్త భూకబ్జానే ప్రధాన కారణం అని ప్రాంత ప్రజలందరికీ తెలుసని అలాగే అదే నాయకుడు పట్టణంలో చాలా వరకు భూములు దొంగ ఇంటి నెంబర్లు సృష్టించి భూ రిజిస్ట్రేషన్లకు పాల్పడి దొంగ స్టాంపులు తయారుచేసి భూ అక్రమనకు పాల్పడినటువంటి విషయం అవునా కాదా అనేది వారు స్వయంగా చెప్పాలని లేదంటే మా దగ్గర ఉన్నటువంటి ఆధారాలు ఇప్పటికే స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయినటువంటి విషయంపై న్యాయపోరాటం కి మా వంతు కూడా కృషి చేస్తామన్నారు. అలాగే ఈ ఒక్క సస్పెన్షన్ కాదు నేరుగా ఆర్ఐపై టిఆర్ఎస్ కు సంబంధించినటువంటి ఒక మహిళ నాయకురాలు భౌతిక దాడికి గురి చేసినటువంటి విషయం నిజమా కాదా అనేది కూడా టిఆర్ఎస్ నాయకులు చెప్పాలి అప్పుడు కూడా అధికారి బలయ్యాడు తప్ప నాయకులకు పార్టీ అండగానే ఉంది ఇప్పుడు కూడా ఆర్ఐఎస్ సస్పెండ్ అయ్యాడు తప్ప ఆ భూ కబ్జాకు పాల్పడిన నాయకుడి పై కేసు నమోదు అయిన కూడా పార్టీ వారి పైన చర్యలు తీసుకోలేదన్నారు. అలాగే టిఆర్ఎస్ మొదటి హాయంలోనే మున్సిపల్ చైర్మన్ పైన కోటి రూపాయల అవినీతి జరిగిందని ఆనాడు 38మంది స్థానిక అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులతో కలుపుకుని ఆర్జే నీకు ఆర్జెడిని కూడా కలిసి వినతిపత్రం అందించిన విషయం అలాగే అప్పుడు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛాంబర్ లో కూడా బైఠాయించి అప్పుడున్నటువంటి 38 మంది నాయకులలో ఇప్పుడు సుమారుగా 20 పైచిలుక నాయకులు అంతా టిఆర్ఎస్ లోనే ఉన్నారని వారు నిజం చెప్పాలన్నారు. ఆ కోటి రూపాయలు అవినీతిపై ఇప్పటికైనా మాట్లాడే ధైర్యం ఉందా అని సూటిగా అడుగుతున్నాం. అలాగే స్థానికంగా డబుల్ బెడ్ ఉన్న నిర్మాణం కొరకు దళితుల భూములు తీసుకుని వారికి కూడా భూమికి బదులు భూమి కనీసం ఒక డబల్ బెడ్ రూమ్ లో అయినా ఇచ్చారని అడుగుతున్నాం అన్నారు. గడిచిన పదండ్లలో 300 ఇల్లు కూడా టిఆర్ఎస్ సర్కార్ ఇవ్వకపోగా ఇప్పుడు కాంగ్రెస్ సర్కిల్లో మొదటి విడతలోనే 3500 ఇండ్లు నియోజకవర్గ వ్యాప్తంగా ఇవ్వడం జరిగిందని ఈ ఒక్క విషయం చాలదా టిఆర్ఎస్ యొక్క పనితీరు కాంగ్రెస్ యొక్క పనితీరు అర్థం చేసుకోవడం. టిఆర్ఎస్ హాయంలో వ్యక్తుల కోసం ప్రభుత్వం నడిస్తే కాంగ్రెస్ హాయంలో వ్యవస్థ కోసం ప్రభుత్వం నడుస్తుందని ప్రజలు గమనిస్తున్నారని మర్చిపోవద్దు అన్నారు. టిఆర్ఎస్ హాయంలో సబ్సిడీ ట్రాక్టర్ నుంచి మొదలుకొని దళిత బంధు స్కీం వరకు కూడా పూర్తిస్థాయిగా టిఆర్ఎస్ నాయకులు లబ్ధి పొందారన్నారు. టిఆర్ఎస్ పార్టీలో గడచిన పదేళ్లలో పార్టీలు మారి వచ్చిన వారికి పదవులు బాధ్యతలు కట్టబెట్టారు అనే విషయాన్ని మర్చిపోవద్దు ఇతర పార్టీ నుంచి వచ్చిన వారికి ప్రధాన పదవులే ఇచ్చారని మరిచిపోయి పార్టీలు మారిన వారు మాట్లాడుతున్నారని టిఆర్ఎస్ నాయకులు హేళన చేసి మాట్లాడే ముందు మీ చుట్టూ మీడియా సమావేశంలో కూర్చున్నంత వారు ఎవరు ఏ ఏ పార్టీ నుంచి వచ్చారు అనేది ఒకసారి గమనించాలన్నారు. ఇకనైనా చిత్తశుద్ధి ఉంటే వాస్తవాలు మాట్లాడండి ఆధారాలు చూపండి అవినీతికి పాల్పడితే ఫిర్యాదులు చేయండి కానీ అసత్య ఆరోపణలు చేస్తూ ఆధారం లేని ఆరోపణలు చేస్తూ కాలయాపన చేయడం మానాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు కోమటి సత్యనారాయణ, హాసన్, మాజీ కౌన్సిలర్ లు వల్లపు రాజు, దండి లక్ష్మీ, బూరుగు కిష్ట స్వామి, పచ్చిమట్ల రాధా, మైదంశెట్టి వీరన్న, పెరమండ్ల నర్సగౌడ్, బత్తుల రవి, రామకృష్ణ గౌడ్, సాగర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి పోటెత్తిన డాలర్లు

**ముంబై :** దేశాల్లో స్థిరపడిన భారతీయులు తమ కష్టార్జితాన్ని దేశానికి పంపడంలో సరికొత్త రికార్డు సృష్టించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశానికి అందిన విదేశీ చెల్లింపులు (రెమిటెన్స్‌లు) ఏకంగా 135.46 బిలియన్ డాలర్లకు చేరాయి. గతేడాదితో పోలిస్తే ఇది 14 శాతం అధికమని ఆర్‌బీఐ విడుదల చేసిన గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. విదేశాల నుంచి సొమ్మును స్వీకరించడంలో భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ప్రపంచ బ్యాంకు ఆర్థికవేత్తలు రూపొందించిన నివేదిక ప్రకారం, 2024 క్యాలెండర్ ఇయర్‌లో భారత్‌కు 129.4 బిలియన్ డాలర్ల చెల్లింపులు అందాయి. ఈ జాబితాలో 68 బిలియన్ డాలర్లతో మెక్సికో రెండో స్థానంలో, 48 బిలియన్ డాలర్లతో చైనా మూడో స్థానంలో ఉన్నాయి. ఫిలిప్పీన్స్ (40 బిలియన్ డాలర్లు), పాకిస్థాన్ (33 బిలియన్ డాలర్లు) ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. 2023లో కేవలం 1.2 శాతంగా ఉన్న రెమిటెన్స్‌ల వృద్ధి రేటు 2024లో ఏకంగా 5.8 శాతానికి పెరగడం గమనార్హం.

ఈ భారీ పెరుగుదలకు అనేక అంశాలు దోహదం చేశాయి. ముఖ్యంగా కరోనా మహమ్మారి తర్వాత అమెరికా సహా ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఓఈసీడీ) దేశాల్లో ఉద్యోగ మార్కెట్లు తిరిగి పుంజుకోవడం ప్రధాన కారణంగా నిలిచింది. ముఖ్యంగా అమెరికాలో విదేశీ ఉద్యోగుల నియామకాలు కరోనాకు ముందున్న స్థాయి కంటే 11 శాతం పెరిగాయి. దీనికి తోడు విదేశాలకు వలస వెళ్లే భారతీయుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది.

## విద్యార్థులకు డ్రగ్స్ సైబర్ క్రైమ్స్ పై అవగాహన కల్పించిన మేడ్చల్ పోలీస్ ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మధుకర్ స్వామి



**రాయపోల్ జూలై 01 ప్రజా జ్యోతి:** ఒక ఐడియా జీవితాన్ని మార్చేస్తుందని విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు క్రమశిక్షణగా మెదగాలని మేడ్చల్ పోలీస్ ట్రైనింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మధుకర్ స్వామి అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాకలోని ప్రవేట్ ఫంక్షన్ హాల్లో అఖిల రాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాట్ నెక్స్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విద్యార్థులు భారీ ఎత్తున తరలివచ్చారు. అనంతరం విద్యార్థులకు డ్రగ్స్ సైబర్ క్రైమ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ అకాడమీ కళాశాల ప్రిన్సిపుల్ మధుకర్ స్వామి మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కువగా సెల్ ఫోన్లు చూస్తున్నారని అన్నారు అవసరమున్నప్పుడే తప్ప ఫోన్ వాడాలి కానీ ఎప్పుడు ఫోన్ వాడకూడదని అన్నారు.అంతేకాకుండా గుట్కాలు పాన్ మసాలా లాంటి నీ అలవాటు చేసుకుని మీ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు. కష్టపడి చదివి చిన్న స్థాయి నుండి పెద్ద స్థాయి కూడా వెళ్ళవచ్చు అని అన్నారు. అనావసరమైన వాటికి ఆకర్షితులై జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు. విద్యార్థులు కళాశాలలకు వెళ్లేటప్పుడు తల్లిదండ్రులు అప్పుడప్పుడు వారి నడవడికను గమనించాలని అన్నారు.ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల రాజ్ ఫౌండేషన్ అధినేత కుకట్ పల్లి ఎస్ఐ తౌడ సత్యనారాయణ,ప్రముఖ వ్యాపార వేత్త చింత రాజు,నల్ల శ్రీనివాస్,అఖిల రాజ్ ఫౌండేషన్ సభ్యులు ఇనుప రవి, జోగు సాగర్,, మహేష్, అందె ప్రవీణ్, అందె శ్రీనివాస్, అస్కె స్వామి, అల్లిబిల్లి కుమార్,భారీ ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్

**జగిత్యాల:** కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ అన్నారు.కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం మరియు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రత భీమా పథకాలైన ప్రధాన మంత్రి జీవనజ్యోతి భీమా యోజన, ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన మరియు అటల్ పెన్షన్ యోజన అర్హులైన వారందరికీ నమోదు కొరకు దేశ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వివిధ బ్యాంకు శాఖల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం ప్రారంభోత్సవ కార్యక్రమం తెలంగాణ గ్రామీణ బ్యాంక్, అల్లీపూర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక భద్రత భీమా పథకాలపై అవగాహన కల్పించి నమోదు చేసేలా ప్రత్యేక ప్రణాళిక